Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 118 హైదరాబాద్ బుధవారం 10 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-




## జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీ కనుసన్నల్లో డిపిఆర్ఓ...!

- సరైన సమాచారం సరైన సమయానికి ఇవ్వని సమాచార పౌర సంబంధాల శాఖ......? - సమాచార లోపంతో సతమతమవుతున్న పాత్రికేయులు.....?



**తెలంగాణ వీణ/మహబూబాబాద్ బ్యూరో:** సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఇండిపెండెంట్ అక్రిడిటేషన్ కార్డ్ లు మంజూరు చేయక పోవడంతో హైకోర్టు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లెక్కచేయక పోవడంతో కోర్టు ధిక్కరణ మొట్టి కాయలతో అక్రిడిటేషన్ కార్డ్ మంజూరు.! ఎన్నో కష్టనష్టాలను రోజు ఎదుర్కొంటున్న జర్నలిస్ట్ లు వృత్తే ప్రధానంగా ఎంచుకుంటూ ప్రతి రోజు వార్తల సేకరణలో నిమగ్నమైన,పాత్రికేయులకు ప్రభుత్వ సమాచారాన్ని చేరువేయవల్సిన అధికారులు ఆ సమాచారాన్ని నిర్లక్ష్యంతో సరైన సమయానికి ఇవ్వలేక పోతుండడంతో సమస్త పాత్రికేయులు సరైన సమయానికి వార్తలు ప్రచురించలేక నానయాతన పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.అను నిత్యం ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు,ఇరువురికి వారధిగా పనిచేసే ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రోజువారి ప్రభుత్వ సమాచారాన్ని సమస్త పాత్రికేయ,ప్రతినిధుల ద్వారా తమ తమపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియవలసిన ఆవశ్యకత ఆయా ప్రతినిధులకు ఉండడంతో సమగ్ర సమాచారం కోరకు సమాచార పౌర సంబంధాల శాఖను సంప్రదిస్తున్నప్పటికి,ఆయా సమాచారాలను సంబంధిత శాఖ అధికారులు సరైన సమయానికి

వివరాలు 2లో

## ఆరు గ్యారంటీల కోసం ఇంటింటి సర్వే చేపట్టబోతున్న సర్కార్...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ..ఎన్నికల హామీలను నెరవేర్చే పనిలో పడింది. రీసెంట్ గా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీలకు సంబదించిన దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి 30 లక్షల మంది గ్యారెంటీ పథకాలను దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వీటిని వెబ్ సైట్ లో ఆన్ లైన్ చేస్తుంది ప్రభుత్వం.అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ గడువు అయిపోవడంతో దీని మీద నిన్న సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. గ్యారంటీల అమలులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ప్రకటించారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో తప్పకుండా అమలుచేస్తామని అన్నారు. నిజమైన అర్హుల కోసం దరఖాస్తులు అప్లై చేసిన ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్ళి సర్వే చేస్తామని చెబుతున్నారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని వంద రోజుల్లో ఆరు గ్యాంటలీను తప్పకుండా అమలు చేస్తామని పొంగులేటి తెలిపారు.ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ నెల 30లోగా డేటా ఎంట్రీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డేటా ఎంట్రీ అప్పుడే మొదలుపెట్టామని 30వేల మందికి పైగా ఆపరేటర్లతో యుద్ధప్రాతిపదికన డేటా ఎంట్రీ కొనసాగుతోందని చెప్పారు. ఇప్పటికే 13 నుంచి 14 శాతం వరకు ఎంట్రీ పూర్తయిందని చెప్పుకొచ్చారు.



## -ప్రజావాణి కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఉద్యోగం -స్థానికత కారణం చూపుతూ గత ప్రభుత్వం ఉద్యోగ నిరాకరణ

### సీఎం రేవంత్ రెడ్డి చొరవతో

## కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్‌లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతని భార్య సత్యలత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినది కావడంతో స్థానికత కారణం చూపుతూ రెండేళ్లుగా ఆమెకు ఉద్యో గం ఇవ్వడానికి గత ప్రభుత్వం నిరాకరించగా, బాధి తులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్య క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి తమ కుటుంబ దీనస్థితిని తెలపగా, మానవతా దృక్పథంతో సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సిపి లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం డిజిపి రాచకొండ కమిష నరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసినదిగా సిపి రాచకొండకి ఉత్తర్వులు జారీ చేయగా, సిపి రాచకొండ రాచకొండ పోలీసు కమిష నర్ కార్యాలయములో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగంలో సమర్ధవంతంగా నీతి, నిజాయితీతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రికి, డీజీపీకి, సిపి రాచకొండకి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, దివంగత కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 12ఎంపీ సీట్లు టార్గెట్.. జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ రెడీ...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో విజయ ఢంకా మోగించిన హస్తం పార్టీ ఇప్పుడు అదే ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లోనూ.. సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకోసం ఇప్పటికే ఎన్నికల కమిటీతో పాటు జిల్లాల ఇంఛార్జులను కూడా అధిష్ఠానం నియమించింది. అయితే.. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్ సభ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు సాధించేలా కష్టపడాలని పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలుంటే.. 12 స్థానాలు గెలవటమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఐదు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల నేతలతో భేటీ అయిన సీఎం.. తాజా పరిస్థితులపై సమీక్షించారు.వచ్చే లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ సీరియస్‌గా కష్టపడాలని రేవంత్ రెడ్డి సూచించారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి సభలో పాల్గొన్నట్లు గుర్తు చేసుకున్న రేవంత్ రెడ్డి.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా ఇంద్రవెల్లిలోనే తొలి సభ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అక్కడే అమరుల స్మారక స్మృతి వనానికి శంకుస్థాపన ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు.ఇదిలా ఉంటే.. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులు తీసుకుంటారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనని తెలిపారు. తాను గత ప్రభుత్వ హయాంలోని ముఖ్యమంత్రిలా కాదని.. జనవరి 26 తర్వాత ఎమ్మెల్యేలందరికీ అందుబాటులో ఉంటానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వారానికి 3 రోజులు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండనున్నట్లు సీఎం స్పష్టం చేశారు.



## రోడ్డు పై ప్రజాపాలన దరఖాస్తులు..

# షాక్‌లో స్థానికులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నుండి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. వీటిని పరిశీలించి పథకాలను అందజేయను న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి 30 లక్షల మంది గ్యారెంటీ పథకాలను దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వీటిని అధికారిక వెబ్ సైట్ లో ఆన్ లైన్ చేస్తుంది. ఈ క్రమంలో బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రజాపాలన దరఖాస్తులు పడి ఉండడం అందర్నీ షాక్‌కు గురి చేసింది.హయత్‌నగర్ సర్కిల్‌కు చెందిన అప్లికేషన్లు బాలానగర్ ఫ్లైఓవర్‌పై చిందరవందరగా కనిపించడంతో వాహనదారులు అవాక్కయ్యారు. కూకట్‌పల్లి లోని ప్రైవేట్ ఏజెన్సీతో కంప్యూటరీంచేందుకు వేలాది దరఖాస్తులను ర్యాపిడో స్కూటీపై అట్టపెట్టెలో తరలిస్తుండగా తాడు తెగి రోడ్డుపై పడిపోవడం చూసి ప్రజలు ఆందోళన చెందారు. స్థానికులు , వాహనదారులు..ఆ దరఖాస్తులను సేకరించి.. సదరు వ్యక్తికి అందజేశారు. స్కూటీపై ఉన్న యువకుడిని సదరు వ్యక్తులు నిలదీశారు. ఇవి ఎక్కడికి..ఎక్కడికి తీసుకెళ్తున్నావు..ఎవరు ఇచ్చారు..వంటివి అరా తీశారు. తాను పాన్ డబ్బాలో పని చేస్తానని సదరు యవకుడు పేర్కొన్నాడు. మరి హయత్‌నగర్‌కు చెందిన దరఖాస్తులు ఎక్కడికి తీసుకుపో తున్నావని ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు ఇచ్చాడు. ఒకసారి ఈసీఐఎల్‌కు చెందిన వ్యక్తినని, మరోసారి రామాయ ంపేటకు చెందిన వ్యక్తిగా చెప్పాడు. అందరూ గట్టిగా నిలదీయ డంతో తనకేమీ తెలియదని, లోకేషన్ మ్యాప్ ద్వారా వీటిని తరలిస్తున్నాననే విషయాన్ని స్పష్టం చేశాడు. ప్రభుత్వ కార్యాల యాల్లో జాగ్రత్తగా కంప్యూటరీకరించాల్సిన దరఖాస్తులను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పిన అధికారి తీరుపై మండిపడ్డారు.

## అన్ని విషయాలు వ్యక్తిగతంగా తీసుకుంటున్న మోడీ

**- మాల్దీవుల వివాదంపై ఖర్గే వ్యాఖ్యలు**




**తెలంగాణ వీణ/బెంగళూరు:** ప్రధాని నరేంద్ర మోడీ అన్ని విషయాలు వ్యక్తిగతంగా తీసుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. కర్నాటకలోని కాలమురగిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విషయాలను వ్యక్తిగతంగా తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. భారత్, మాల్దీవుల మధ్య తలెత్తిన వివాదాన్ని ప్రస్తావిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన పొరుగుదేశాలతో మంచి స్నేహసంబంధాలను కొనసాగించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు వైఖరులను మార్చుకోరాదని, మన పొరుగుదేశాలను మార్చుకునే అవకాశం మనకు లేదని ఆయన సూచించారు.

## జులై 7న నీట్ పిజి పరీక్ష వాయిదా



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ ఈ ఏడాది జులై 7వ తేదీకి వాయిదాపడినట్లు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఆగస్టు 15వ తేదీని ఎలిజిబిలిటీకి కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటించింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ పరీక్ష మార్చి 3న జరగాల్సి ఉంది. నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్, 2019 కింద ఎండి/ఎంఎస్, పిజి డిప్లమా కోర్సులకు నీట్ పిజి సింగిల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌గా ఉంది.

# జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీ కనుసన్నల్లో డిపిఆర్ఓ...!

(మొదటి పేజీ తరువాయి)

సమాచారాన్ని,అందించక పోవడంతో ప్రసార మాధ్యమాల ద్వారా సరైన సమయానికి అందవలసిన సమాచారం ప్రజలకు అందడం లేదు.....?

**- ప్రజలకు చేరని ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు..**

**- పాత్రికేయులకు సమాచారం ఇవ్వని వైనం.!**

అబాసుపలవుతున్నా ప్రభుత్వ పథకాలు సకాలంలో జిల్లా కలెక్టర్ పర్యటన వార్తల వివరాలు సరైన సమయంలో పాత్రికేయులకు సమాచారం ఇవ్వని వైనం వల్ల ఉదయం ఏదైనా కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు జరిగితే రాత్రి 9–00 గంటల వరకు కూడా వార్తలు అందించక పోవడం వల్ల కలెక్టర్ పర్యటన వార్తలు సంపూర్ణంగా అన్ని పత్రికలలో రావడం లేదు.సమాచార శాఖ అధికారి ఆ మూడు నాలుగు దిన పత్రికలకు మాత్రమే వార్తలు ఇస్తున్నారు.ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ కోసం వీడియో కెమెరా ఉన్నా ఏ ఒక్కరోజైన ఉపయోగించిన దాఖలాలు లేవు. సమాచార శాఖ అధికారి తనతో పాటు రోజు విందు భోజనం చేసుకునే జర్నలిస్టులకు మాత్రమే వార్తల సమాచారాలు అందుతున్నట్లా......?సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సొంతంగా కొంత మందితో వాట్సప్ గ్రూప్ తయారు చేసి వారికి మాత్రమే ప్రభుత్వ వార్తల వివరాలు పాత్రికేయులకు సమాచారం, ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. మొన్నటికి మొన్న జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ (శశాంక )మీడియా ప్రతి నిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుటకు సమావేశం ఏర్పాటు చేయుటకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారికి తెలుపగా తనకు నచ్చిన వారికి మాత్రమే ఫోన్ ద్వారా నిమిషాల్లోనే సమాచారం ఇచ్చారు. సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కలువల శ్రీనివాస్,వారి సిబ్బంది అలసత్వ వైఖరి వైఫల్యంతో తోటి జర్నలిస్ట్ లు ఇబ్బంది పడుతున్నట్లు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పలు సంక్షేమ పథకాలు ప్రజలకుచేరాలని కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు పాత్రికేయులకు సమాచారం ఇవ్వని వైనంప్రభుత్వం ప్రజల కోసం ఏర్పాటు చేసే ప్రజావాణి కార్యక్రమం మరియు ప్రభుత్వ వివిధ కార్యక్రమాలకు సంబంధించి రోజు రోజుకు ఇంత టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్ మీడియాకు వీడియో కెమెరా వాడుతూ ఎప్పటికప్పుడు వీడియోలు రూపంలో సమాచారం ఇవ్వాలి. గత ఎన్నికల సమయంలో గతంలో పనిచేసిన కలెక్టర్ అట్టి వీడియో కెమెరా సమాచార శాఖకు నూతనంగా ఇప్పించినప్పటికీ ఏ రోజు కూడా దాన్ని ఉపయోగించిన సందర్భాలు లేవు.ప్రస్తుత సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి కల్వల శ్రీనివాస్ గతంలో జనగాం జిల్లాలో అనేక ఆరోపణలు ఎదుర్కోవడంతో తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఈయన పై బదిలీ వేటు వేసింది. తనకున్న రాజకీయ నాయకుల పలుకబడితో మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధనపు జిల్లా అధికారిగా విధులు నిర్వర్తిస్తు మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా విధులలో చేరిన నాటి నుండి ప్రస్తుతం వరకు మహబూబాబాద్ జిల్లా లో పని చేస్తున్న జర్నలిస్ట్‌లకు ఫోన్ చేసిన,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం కు వెళ్లిన అందుబాటులో ఉండకుండా ఎప్పుడు జిల్లా కలెక్టర్ వద్ద ఉన్నట్టు తెలుపుతారు. అందుబాటులో ఉండి లేనట్టుగా నటిస్తారు.సరిగా ఫోన్ కూడా ఎత్తరు ఆఫీస్ కి వెళ్తే అటెండర్,టైపిస్ట్, సభార్డినేటర్ లు ఎవరో ఒకరు తప్ప ఆఫీస్ లో జిల్లా అధికారి మాత్రం ఉండరు.మహబూబాబాద్ జిల్లా వివిధ మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కనీసం సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి మొఖం కూడా తెలవదనే వార్తలు వినిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా కలవల శ్రీనివాస్ ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు పలు వివాదాలకు కారకుడు అవుతున్నాడు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల కోసం నూతన అక్రిడేషన్ కార్డు దరఖాస్తులకు ఆహ్వానం పలికింది.గతంలో పనిచేసిన ఇద్దరు డిపిఆర్ఓ లు అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఆరోపణలు ఎదుర్కొని వేటు పడి ఇతర జిల్లాలకు బదిలీ జరిగి సంఘటన మహబూబాబాద్ లో చోటుచేసుకుంది.జిల్లా వ్యాప్తంగా దాదాపు మొదటి విడతగా 555 మంది దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్రంలోనే ఏ జిల్లాలో లేని విధంగా అనేక కారణాలు చూపించి 264 కార్డులు మంజూరు చేయడం జరిగింది. పట్టణంలోని జర్నలిస్టులు అందరు కలిసి పలుమార్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక కు సమాచార పౌర సంబంధాల శాఖ డిపిఆర్ఓ పై పలు మార్లు ఫిర్యాదులు అందించగా స్పందించకపోవడంతో, తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కి,గత తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ అల్లం నారాయణ కి, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కి,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై, గిరిజన,స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి రాథోడ్ సత్యవతి కి,ఎంపీ మాలోత్ కవిత కి ఫిర్యాదు చేయగా రెండో విడత అక్రిడిటేషన్ ప్రక్రియ చేపట్టగా అందులో కూడా అక్రిడేషన్ కమిటీ మెంబర్లు తమ సొంత బంధువులకు,రాజకీయ నాయకులకు,పెట్రోల్ పంపులలో పనిచేసే వారికి, డ్రైవర్లకు,కిరాణా షాప్ లో పనిచేసే వారికి,చికెన్ షాప్, హోటల్లో, హాస్పిటల్, మెడికల్ షాప్, ప్రైవేట్ చిట్ ఫండ్స్, బ్రాంచ్ మేనేజర్స్,గుట్కా,ఇసుక రవాణా,బెల్లం మాఫియా,రౌడీ షీటర్లకు,చర్చ్ పాస్టర్ లకు, ప్రభుత్వ పేదల బియ్యం కొంటున్న వ్యాపారులకు,ఫోటో స్టూడియోల వారికి, ప్రింటింగ్ ప్రెస్,రవాణా శాఖ,టీవీ మెకానిక్ లు,వడ్రంగి(కలప) పనిచేసే వారికి, వివిధ కేసులలో నిందితులుగా ఉన్నవారికి కార్డులను మంజూరు చేశారు. కొంతమేర జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్లు సుమారు 30 నుంచి 40 వేల రూపాయలు తీసుకొని ప్రసారం కాని సంస్థలకు సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంకు రాని వివిధ దినపత్రికలకు మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ ను తప్పుదు తొవ్వ పట్టించి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయించడం జిల్లాలో జోరుగా ప్రజలలో చర్చ జరుగుతుంది.జిల్లా పరిధిలో ఉన్న కొంతమంది జర్నలిస్టులు, తనుచేసే పత్రిక,మీడియా సంస్థ వేరు,వేరు అక్రిడేషన్ కార్డు వేరే ఛానల్,పత్రిక సంస్థలో తీసుకోవడం ఇదేలా సాధ్యమవుతుంది. సుమారు జిల్లాలో 50 మందికి పైగా వివిధ సంస్థల్లో పని చేస్తూ వేరువేరుగా అక్రిడేషన్లు కార్డులు పొందినట్టు సమాచారం.నిత్యం పనిచేస్తున్న ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా ప్రభుత్వపరంగా అందవలసిన జర్నలిస్టు ఫలాలు అందకపోవ డంకు గల కారణం ప్రధానమైన కారకుడు డిపిఆర్ఓ నే అని నిదర్శనంగా నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ 239 జీవో ప్రకారం నూతన అక్రిడిటేషన్ కార్డ్ దరఖాస్తు ప్రక్రియ కోసం పత్రికా ప్రకటన విడుదల చేయాల్సిన అవసరం ఉండగా తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాల్లో లేని విధంగా మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి తన ఒంటెద్దు పోకడ మానుకొనిరెండో విడతలో వచ్చిన కార్డుల వివరాలు వెంటనే ప్రచురితం చేయాలి. ఇంకా మొదటి రెండో విడత లో అక్రిడిటేషన్ కార్డు రాకుండా నష్టపోయిన వారికి మూడో విడత ఏర్పాటుకు 239 జీవో ప్రకారం పత్రికా ప్రకటన విడుదల చేసిన తర్వాత కూడా ఇంకా జారీ చేయలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రక్రియ అని తెలిపినప్పటికీ జీవో 239 ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న మహబూబాబాద్ జర్నలిస్టులు.జిల్లాలోని పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డు విషయమై ప్రజావాణి కార్యక్రమంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యను విన్నవించగా సానుకూలంగా స్పందించి ఇంకా సుమారు 100 మందికి పైగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు సమాచారం కానీ నాటినుండి నేటికీ వరకు ఎలాంటి సమాచారం లేదని విశ్వసనీయ సమాచారం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సమాచార పౌర సంబంధాల శాఖ జీవో 239 ప్రకారం అక్రిడిటేషన్ కార్డు వెనుక క్రింది భాగంలో 5 సూచనలు కనిపిస్తాయి.కానీ అధికారులు మాత్రం పట్టించుకోరు అంటే ఇదే నేమో ప్రభుత్వ జీవో ఉల్లంఘన కాదా అని ప్రశ్నిస్తున్నారు కొందరు.అక్రిడిటేషన్ కార్డు జాప్యం వలన జర్నలిస్ట్ లకు ఇచ్చే డబుల్ బెడ్ రూం విషయంలో తమకు అన్యాయం జరిగిందని కొంతమంది జర్నలిస్ట్ లు కోర్టు మెట్లు ఎక్కినా ఇప్పటికీ ఎవరో ఒకరిపై నెపం వేసి తప్పించుకు తిరుగుతున్న పౌర సమాచార అధికారి కొన్ని సంస్థలు రద్దు అయినా ఇంకా వారి కార్డులను కొనసాగిస్తూ వారిని డబుల్ బెడ్ రూం పథకంలో అర్హులను చేస్తూ నిజమైన నికార్సైన జర్నలిస్ట్ లకు మాత్రం ఇంకా కార్డులు ఇవ్వకపోవడం గమనార్హం.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న సమాచార పౌర సంబంధాల శాఖ లో లక్షల జీతం తీసుకుంటూ కేటాయించిన అధికారి విధులను దుర్వినియోగ పరుస్తున్న మహబూబాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయకపోవడంతో సీనియర్ జర్నలిస్ట్ మహబూబాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఉపసంచాలకులు హైదరాబాద్ సమాచార శాఖ కమిషనర్ పై కోర్టులో దావా దాఖలు చేయడంతో కోర్టు మొట్టికాయలేసిన అనంతరం సీనియర్ జర్నలిస్టుకు ఇండిపెండెంట్ అక్రిడిటేషన్ కార్డు ను మంజూరు చేశారు. ఈ విషయమై సమాచార పౌర సంబంధాల శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి వల్ల ప్రభుత్వా ఖజానాకు రెండు లక్షల రూపాయల నష్టం జరిగినట్లు సమాచారం, ఈ అధికారిపైన ఇప్పటికైనా చర్యలు తీసుకుంటూ నూతన జిల్లా అధికారి,తగిన అధికార సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన వల్ల తమ గుర్తింపు నష్టపోతున్నామని జర్నలిస్టులు అందరూ కోరుకుంటున్నారు.ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలంటున్న మహబూబాబాద్ సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్ట్ యూనియన్ సంఘాలు.

# ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

**- పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు కైట్ ఫెస్టివల్**

**- తెలంగాణ కళలకు పూర్వ వైభవం తీసుకువస్తాం**

**- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి**




**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగే అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూప్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం సచివాలయం మీడియా పాయింట్ లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. అంతకు ముందు వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులు సచివాలయంలో మంత్రితో భేటీ అయ్యారు. కైట్ ప్లేయర్లు రకరకాల పతంగులు తీసుకుని ఇతర దేశాల నుంచి ఇక్కడకు వచ్చి మనకు పరిచయం చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి చెప్పారు. ఈ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ గురించి వివరించారు. ఈ సందర్భంగా రకరకాల గాలిపటాలను ఆవిష్కరించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిధులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనమైన ఆతిథ్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రాదాయాలు ప్రతిభింబించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భవిష్యత్తులో ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, ప్రతిపాదనలు అందజేయాలని ప్రతినిధులను కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఒక 'మినీ ఇండియా' అని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా వచ్చినవారు కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఎన్నో మతాలకు హైదరాబాద్ నెలవుగా మారిందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు.16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్స్‌తో పాటు వివిధ రాష్ట్రాల కైట్ ప్లేయర్స్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని వెల్లడించారు. వివిధ రకాల రంగుల పతంగులను ఎగురవేస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారు తమ ఇంట్లోనే తయారు చేసిన 400 రకాల స్వీట్లతో పాటు తెలంగాణ వంటకాలను ఫుడ్ కోర్టులో విక్రయిస్తారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రదర్శిస్తారన్నారు. వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులే నని చెప్పారు. ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు ఆహ్వానించారు.

**కైట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం**

రానున్న రోజుల్లో ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించనున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. , తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు పూర్వ వైభవం తేనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె. నిఖిల్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్లిక్ (సిఎల్ఐసి) ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్, ఇంటర్నేషనల్ కైట్ ప్లేయర్ పవన్ సోలంకీ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం అమ్మాయికి పెళ్లి నిమిత్తం కొరకు ఖర్చుతో పాటు ఇంటి వంట సామాగ్రిని, ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు





**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని చార్ బౌళి ప్రాంతానికి చెందిన నిరుపేద ముస్లిం అమ్మాయికి పెళ్లికై ఖర్చులతో పాటు పెళ్లిలో అమ్మాయికి పెట్టే వంట పాత్రలు ఇంటి సామాగ్రి ఆయన ఖర్చు మొత్తం ఆర్థిక సహాయం అందజేసిన వరంగల్ తూర్పు ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫరాజ్ కాంగ్రెస్ ముస్లిం యువ నాయకుడు వరంగల్ తూర్పు కొండా దంపతుల ఆదేశాల మేరకు వారి సహకారంతో ఈ సందర్భంగా ఫరాజ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం షాది ముబారక్ క్రింద లక్ష రూపాయలు సహాయం చేసింది కానీ టిఆర్ఎస్ నాయకులు చెక్కుల పంపిణీ విషయంలో కమిషన్లు తీసుకొని చెక్కులు ఇచ్చే వారు అలాంటి దుర్మార్గమైన ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు పేదవారికి ఏ అర్థిక సహాయ సహకారాలు అందలేకపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని ఆరు నెలల్లో కులాల గణనతోపాటు మైనార్టీకి సంక్షేమానికి ఏటా రూ,4000 కోట్ల బడ్జెట్ ను పెంచుతామని కాంగ్రెస్ ప్రకటించింది అందుకు అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాల పేద ముస్లిం మైనార్టీలకు రూ 1,60,లక్షలు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతుందని తెలిపారు,వరంగల్ తూర్పులో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతుల వారికి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాను అందుకు పేదవారికి న్యాయమైన సేవ సహకారాలు ఆర్థిక సహాయాలు చేస్తాన్నాని నిత్యం ప్రజల కోసం వారికి అవసరమైనప్పుడు రాజకీయం కుల మత భేదాలకు అతీతంగా సేవ చేస్తున్న పేదవారి కళ్ళలో వెలుగు నింపాలని వారు సంతోషంగా పండుగలు జరుపుకోవాలని కొత్త బట్టలు వంట సామాగ్రి అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు, స్థానికుల మనుస్సులో మాట కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల విషయంలో గత పాలకుల నిర్లక్ష్యమం వలన బిఅర్ఎస్ నాయకులు కమిషన్ తీసుకున్నా సందర్భాలు కోకొల్లల ఉన్నవని ఈ రోజుల్లో ఒక్క పేదింటి ముస్లిం అమ్మాయి పెండ్లికి స్వంత కర్చులతో సాయం చేసిన గొప్ప మనసున్న మహమ్మద్ ఫరాజ్ కు ముస్లిం మైనార్టీలు నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మైనర్ వాహనాలు నడిపితే వారి పేరెంట్స్‌పై చర్యలు...

**- నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు**



**తెలంగాణ వీణ/ఓయూ:** నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తార్నాక, హబ్సిగూడా తదితర ప్రాంతాల్లో మైనర్ల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడుపుతుండగా వారిని ఇన్స పెక్టర్ నాగరాజు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారికి చలాన్లు విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మైనర్ వాహనాలు నడిపితే వారికే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని తెలిపారు.

## హనుమాన్ పోచమ్మ తల్లి విగ్రహాలకి 5.6 సంవత్సరాలుగా నీడ లేదు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** రామవరం గ్రామ పంచాయితీ లో గల రంగంపల్లి గ్రామం మెయిన్ రోడ్ నందు సుమారు 4,5 ఏళ్ల క్రితం గ్రామం లో ఉన్నటువంటి భక్తుల ఆర్థిక సహకారం తో హనుమాన్ రాతి విగ్రహం మరియు పోచమ్మ తల్లి రాతి విగ్రహాలు సిమెంటు కాంక్రీట్ తో బేస్మెంట్ ఫిల్లర్లను తమ స్థోమతకు మించి నిర్మాణం చేయగలిగ ఈ క్రమంలో హనుమాన్ విగ్రహానికి పోచమ్మ తల్లి విగ్రహానికి చుట్టూ గోడలు గానీ, పై కప్పు గానీ నిర్మించే సరైన ఆర్థిక వనరులు లేక హనుమాన్ పోచమ్మ తల్లి గుడి నిర్మాణం అర్థంతంగానే మిగిలిపోయి 4,5ఏళ్ల నుండి గుడి నిర్మాణానికి నోచుకోలేకపోతుంది. ఈ సందర్భంలో తన స్థోమతకు తగ్గట్లు గా గుడి పై కప్పు మరియు చుట్టూ తాత్కా లీకంగా తడుకలతో ప్లాస్టిక్ పరాదాలతో ఆంజనేయ స్వామీ కి నీడను ఏర్పాటు చేయడానికి ఈరెల్లి నగేష్ గముందుకు వచ్చి గుడికి నీడను ఏర్పాటు చేయటం జరిగినది ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ హనుమాన్ పోచమ్మ తల్లి గుడికి నీడను ఏర్పాటు చేయుట కొరకు కాంక్రీట్ స్లాబ్ గోడలు నిర్మించుట కొరకు దాతలు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరటం జరిగినది.

## మల్కాజిగిరి డీసీపీ పద్మజాను అభినందించిన బిఆర్ఎస్ నేతలు




**తెలంగాణ వీణ/కాప్రా :** మల్కాజిగిరి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన పి.వి పద్మజాను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం చిత్రపటాన్ని బహుకరించారు. గతంలో మల్కాజిగిరి డిఎస్ పి గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని రామారావు అన్నారు. తిరిగి రాచకొండ కమిషనరేట్ లో డీసీపీగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. డిసిపి గా మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

## దళిత బంధు నిధులు మా కుటుంబాలకు ఇచ్చి మమ్మల్ని ఆర్థికంగా ఆదుకోవాలి




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఖానాపురం తహశీల్దార్ ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చిన దళిత బంధు లబ్ధిదారులుదళిత బందు బెనిఫిషర్స్ మాట్లాడుతూగత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు,గేదెల పైలెట్ ప్రాజెక్టు కింద ఖానాపురం మండల వ్యాప్తంగా నిరుపేద కుటుంబాలను అధికారులు ఎంపిక చేసి మా యొక్క దరఖాస్తులను ఆన్లైన్ కూడా చేయడం జరిగిందని నేడు దళిత బందు,గేదెల పైలెట్ ప్రాజెక్టు ను కూడ రద్దు చేస్తామని ప్రకటన నూతన ప్రభుత్వం ప్రకటన చేయడంతో మా బతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయని దళిత బందు లబ్ధిదారులు వాపోయారు అధికారులు సభ పెట్టి కలెక్టర్ ఖాతాలో డబ్బులు ఉన్నాయంటే %ూా+ఎదీ%.ఖానాపురం నందు కూడ జీరో ఖాతాలు తీసుకున్నామని ఇంతలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో తాత్కాలికంగా వాటిని నిలిపివేశారని అప్పుడు నిలిపివేసిన లబ్ధిదారులకు నేడు నూతన గవర్నమెంట్ నిధులు విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.లేని యెడల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అంబేద్కర్ చేయూత పథకంలో మాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఎమ్మార్వో ఎంపీడీఓ గార్లకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ గొర్రె కవిత సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్ దళిత నాయకులు లబ్ధిదారులు నేలమర్రి నాగరాజు,జన్ను సురేష్,ఈలపొంగు కొమరమ్మ,పీసరి వెంకన్న, మర్రి దావీదు జలగం బాబు తలగంపల ప్రభాకర్ చిన్నపెల్లి లక్ష్మి అలువాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో లక్ష 116లతోపాటు తులం బంగారం : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** నర్సంపేట నియోజకవర్గం లోని 219 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులకు గాను రెండు 2 కోట్ల 19 లక్షల 25 వేల 404 రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డికాంగ్రెస్ ప్రభుత్వంలో జనవరి 9 తర్వాత పెళ్లి చేసుకున్న ప్రతి అర్హులైన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కానుకగా 1లక్ష116 రూపాయలతో పాటుతులం బంగారం ఇవ్వబోతున్నామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో పెళ్లి చేసుకున్న హిందువులకు ముస్లింలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లక్ష 116 రూపాయల చెక్కులను నర్సంపేట పట్టణంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అందచేస్తామని జనవరి 2024 లో పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి వారి తల్లిదండ్రులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం అందజేయన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి తహసిల్దార్లు నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్లో సందడిగా ఫ్రెషర్స్ ఈవెంట్




**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో సందడిగా ఫ్రెషర్స్ పార్టీ నిర్వ హించారు. విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయ బద్దంగా తయారై సందడి చేశారు. కళాశాలలో విధ్యార్థులు పోటీత త్వం... క్రమశిక్షణతో విధ్వనభ్యసించి. యూకు తల్లితండ్రులకు పేరుతీసు కురావాలని ముఖ్య అతిథిగా హాజరైన రౌండ్ టేబుల్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వంకజ్ గుప్తా విద్యార్థులకు సూచించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మంగళవారం సందడిగా ఫ్రెషర్స్ పార్టీని ఎ ఎస్పరాంజ అనే పేరుతో నిర్వహించిన ఈ వేడుకకు సీనియర్, జూనియర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేసి వివిద సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ వేడుకకు పూర్వ విద్యార్థి వంకజ్ గుప్తా, యూఎస్ నుంచి వచ్చిన పలువురు పూర్వవిద్యార్థులు హాజరై వారు ఎదుర్కోంటున్న సమస్యలు, అనుభవాలను విద్యార్థులకు చెప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యూసీసీ అండ్ బీఎం హెడ్ అండ్ ప్రిన్సివల్ ప్రొ. డి.శ్రీరాములు స్వాగతోపన్యాసం చేసి విద్యార్థులకు వ్యక్తలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ రెగ్యూలర్, ఎంబీఏ టిఎం, బీబీఏ టీటీఎం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు




**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ సంజీవయ్య నగర్‌కు చెందిన 34 మంది అయ్యప్ప స్వాములు వర గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం బోయిన్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అయ్యప్ప స్వామి ఆలయంలో వారిని సత్కరించి సన్మానించారు. అనంతరం స్వామియే శరణం అయ్యప్ప అంటూ నినాదాలు చేస్తూ శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

## నూతన హంగులతో భవన సముదాయాల నిర్మాణం చేపట్టాలి

**- త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి**

**- సింగరేణి వ్యాపార సముదాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి సిఎండి బలరాం**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో కలిసి మంగళవారం పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు సింగరేణి అధికారితో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈ భవనాలు పురాతనమైనవి కావడం వలన వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు చెప్పారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలనీ కోరారు. సముదాయాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనునిత్యం వ్యాపార కార్యకలాపాలు చేయుటకు అనేక మంది రైతులు వ్యాపారస్తులు వస్తుంటారని అన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆధునిక పద్ధతిలో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్న వారికే అప్పగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఏలూరులో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

**- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, ఎం.ఎ బేబీ ఏలూరు రాక**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** ఈ నెల 10,11 తేదీలలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఏలూరులో జరుగుతున్నాయని ఈ సమావేశాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, ఎం.ఎ.బేబీ ఏలూరు వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశాలు ఏలూరులోని మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని శ్రీ హెూటల్ హాలులో జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలను, ప్రజా సమస్యలు, ఎన్నికల కర్తవ్యాలను ఈ సమావేశాలలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా నగరంలో పలుచోట్ల ఎర్రజెండాలతో అలంకరణ చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు శిక్షణ, ఒక్కో అడుగు!

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మార్గదర్శకత్వంలో ఏపీ విద్యా శాఖ ఆన్‌లైన్ కార్యక్రమం నిర్వహించింది. అందులో మన రాష్ట్రంలోని 400 ఇంజనీరింగ్ కళాశాలల నుండి 2000 మందికి పైగా బి-టెక్ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.అయితే ఆఖరి సంవత్సరం విద్యార్దులు తమ పరీక్షల తర్వాత, తమ ఇంటర్న్‌షిప్ లేదా ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా 6000 ఉన్నత విద్యా పాఠశాలల్లో (ఒక సెమిస్టర్‌కి ఒక విద్యార్థికి 3 పాఠశాలలకు, వారానికి 2 రోజులు, ఒక్కో పాఠశాల) గడపాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ జనవరి 22న ప్రారంభమై ఏప్రిల్ 30 వరకు సాగుతుంది.సాంకేతికత ఆధారిత బోధన, అభ్యాసం కోసం డిజిటల్ ట్యాబ్ లు, స్మార్ట్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లను ఉపయోగించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం.అదనంగా, ప్రభుత్వ పాఠశాల్లో ఉపయోగిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అత్యాధునిక అంశాలను విద్యార్థులు నేర్చుకోవచ్చు.

## సామాజిక సమత సంకల్పం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు

**- 11న జిల్లాస్థాయి కాన్ఫరెన్స్, ఛాయాచిత్ర, పుస్తక ప్రదర్శన**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలో సామాజిక సమత కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు చెప్పారు. మంగళవారం స్థానిక డిఆర్డిఏ కార్యాలయంలో సామాజిక సమత సంకల్పం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ శ్రీ వె. ప్రసన్న వెంకటేష్ జిల్లాస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు దిశ నిర్దేశం చేశారన్నారు. ఈ నెల 19వ తేదీన విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంభేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా సామాజిక సమత సంకల్పం కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఏలూరు జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించడం జరిగిందని డిఆర్ డిఏ పిడి చెప్పారు. ఈనెల 11వ తేదీ గురువారం మధ్యాహ్నం 2.00 గంటలకు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో డా. బి. ఆర్. అంభేద్కర్ జీవిత చరిత్ర తెలియజేసే ఛాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విదంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఫ్లెక్సీ బ్యానర్ పై డా. బి.ఆర్. అంభేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే సమావేశంలో విద్యావేత్తలు, సామాజికన్యాయం కోసం పనిచేసే ప్రతినిధులు, సంస్థలను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. డా. బి.ఆర్. అంభేద్కర్ ఆదర్శాలను, సామాజిక న్యాయానికి గుర్తుగా వున్న ప్రాంతంలో ప్రజా భాగస్వామ్యంతో మానవహారాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈనెల 10వ తేదీన ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన తదితర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జెడ్పి సిఇఒ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిపిఓ టి. విశ్వనాథ శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిఇఓ శ్యామ్ సుందర్, మెప్మా డిపి ఇమ్మానియేల్, డ్వామా పిడి ఎ. రాము, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, దళిత నాయకులు మేతర అజేయ్ బాబు, మెండెం సంతోష్ కుమార్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ప్రతిభ బయటపడుతుంది

**- "గెట్ టూ గెదర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్" టోర్నీలో ఎమ్మెల్యే కూనంనేని**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాల ప్రతిభను మెరుగుపరచవచ్చని, వారి ఉజ్వల భవిష్యత్తుకు సైతం అది నాంది పలుకుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని మేషన్ కాలనీ గ్రౌండ్ లో జరిగిన "గెట్ టూ గెథర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్" కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ రోజుల్లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రతీ ఒక్కరు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రతిభాపాతవాళ్లని వెలికితీయాలన్నారు. ఆటకి వయసుతో సంబంధం లేకుండా కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వెటరన్ క్రికెటర్స్ అందరినీ ఒక వేదిక మీద చేర్చి కన్నల పండుగగా ఈ టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజర్లు పుష్ప రాజ్, దుష్యంత్, వారి మిత్ర బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విన్నర్స్, రన్నర్స్ జట్టులకు ఆయన బహుమతులను అందజశారు. తొలుత శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్స్, కవిత డెంటల్ క్లినిక్, సాయిప్రియా జ్యులరీస్, దువ్వా సింహాచలం జ్యులరీస్ సౌజన్యంతో జరిగిన ఈ మ్యాచ్ లో పుష్పా లెవెన్, యంగ్ స్టార్స్ లెవెన్, చంటీ లెవెన్, ఏసీసీ లెవెన్, ఎస్సీసీఎల్ లెవెన్, ఆర్గనైజర్స్ లెవెన్ టీములు నాకౌట్ మ్యాచ్ లు ఆడి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో ఏసీసీ లెవెన్ జట్టుపై యంగ్ స్టార్స్ జట్టు విజయాన్ని సాధించి కప్ ని కైవసం చేసుకుంది. పలువురు క్రీడా జట్లు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# వేదింపులకు గురిచేస్తే కఠిన చర్యలు!

**- రాచకొండ' షీ టీమ్స్.టి. ఉషా విశ్వనాథ్, డి.సి.పి, మహిళ రక్షణ విభాగం అధిపతి**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** నెల రోజుల్లో 224 మంది ఆకతాయిలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్. భాలికలను,మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను ,మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయ స్థానంలో హాజరు పరుస్తూ.. వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపిఎస్ ఆదేశానుసారం, రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను,యువతులను వేదింపులకు గురిచేస్తున్న 224 మందిని (మేజర్స్-140, మైనర్స్ -84) షీ టీమ్స్ వారు అరెస్టు చేసినారు. వారికి ఎల్‌బి నగర్ సీపీ క్యాంపు ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు ) నందు భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ( ఎన్ జి ఓ ) వారి ఆధ్వర్యంలో కుటుంబ సబ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.గత నెల డిసెంబర్ పిర్యాదులు అందినాయని, ఉమెన్ సేఫ్టీ వింగ్ రాచకొండ డిసిపి టి. ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి -60 , వాట్సాప్ కాల్స్ %ం% మెసేజెస్ ద్వారా వేదించినవి - 120, సోషల్ మీడియా అప్స్ ద్వారా వేదించినవి- 60, నేరుగా వేదించినవి %--% 50. వాటిలో క్రిమినల్ కేసులు-12, పెట్టి కేసులు- 131, 84 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమైన కేసులు కొన్ని.. కళాశాల విద్యార్థినులను వేదిస్తున్న పోకిరీలు అరెస్టుతుర్కయంజాల్ లో గల ఫార్మసీ కాలేజ్ వద్ద ఈవ్ టీజింగ్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ ఇబ్రహీంపట్నం అక్కడికి చేరుకొని ఈవ్ టీజింగ్ చేస్తున్నా ముగ్గురు పోకిరిలను అదుపులోకి తీసుకొని వారిపైన ఆదిభట్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.వేదింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు,బీబీనగర్ ఏరియాలో నివాసముండే మహిళ కు ఒకవ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఆమెతోపాటు పనిచేస్తు ప్రేమించమని వెంటపడుతూ ఇబ్బందులకుగురిచేస్తున్నాడు. సదరు మహిళా ఎంత చెప్పిన వినకుండా అలాగే వెంటపడేవాడు. దీంతో విసిగిపోయిన మహిళా షి టీమ్ భోనగిరి ని సంప్రదించ గ నిందితున్ని అదుపులోకి తీసుకొని బీబీనగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయించడం జరిగింది.స్నాప్ చాట్ ద్వారా వేదిస్తున వ్యక్తి అరెస్టు :హయత్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక మహిళా కు




స్నాప్ చాట్ ద్వారా ఒక వ్యక్తితో పరిచయంఏర్పడింది వాళ్ళిద్దరూ కొన్ని రోజులు స్నేహితులుగా ఉన్నారు. ఆ తర్వాత ఆ వ్యక్తి అమ్మాయిని ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడు, ఆమె తన ప్రేమను ఒప్పుకోకపోతే అమ్మాయి ఫొటోస్ ను మార్ఫింగ్ చేసి ఆ ఫొటోస్ ను ఆమె తల్లిదండ్రులకి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని బెదిరించాడు, దీంతో అమ్మాయి దానికి భయపడి వెంటనే షి టీమ్ వనస్థలిపురం ని సంప్రదించగా, నిందితున్ని అదుపులోకి తీసుకొని హయాత్ నగర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి జైలుకి పంపించడం జరిగింది.ఆన్లైన్ గేమింగ్ ఆప్ ద్వారా వేధింపులు కుషాయిగూడ లో నివాసం ఉంటున్న బాలికకు ఆన్‌లైన్ గేమింగ్ అప్లికేషన్ (లూడో) ద్వారా పరిచయం అయి, తర్వాత నిందితుడు బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా మెసేజ్ చేసేవాడు. కొన్ని నెలల తర్వాత, ఆమె అతని ప్రవర్తన కారణంగా అతనితో మాట్లాడడం మానేసింది. అందువల్ల, నిందితుడు తన వద్ద వీడియోలు చిత్రాలు ఉన్నాయని ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు అట్టి విషయంపై షి టీమ్ కుషాయిగూడ నీ సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని కుషాయిగూడ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి జైలుకి పంపించడం జరిగింది. స్నేహితుడిగా పరిచయమై ఆపై వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తి అరెస్టు :ఎల్బీనగర్ లో నివాసం ఉంటున్న మహిళకు కు 2012లో వివాహం జరిగినది. వివాహం జరిగిన కొద్ది రోజుల తర్వాత వారి ఇరువురు మధ్య కొన్ని గొడవల కారణంగా అ తన భర్తకి దూరంగా ఉంటుంది. ఈ సమయంలో తన దూర బంధువు తో పరిచయం ఏర్పడింది. తన భర్తతో విడాకులు తీసుకున్న తర్వాత అట్టివ్యక్తి వివాహం చేసుకుందామని నిశ్చయించుకున్నది. కానీ జూలై 2023 నెలలో అట్టివ్యక్తి ఆమెకు తెలియకుండా తన ఫోన్ ని హ్యాక్ చేసి ఆమె ఎవరితో మాట్లాడినఅనుమానించడం మొదలు పెట్టాడు. అతని ప్రవర్తన నచ్చక అతనిని దూరం పెట్టడం జరిగింది. దీనితో నిందితుడు వారు ఇద్దరు కలిసి దిగిన ఫోటోలను ఆమె భర్త నెంబర్ కి పంపిస్తూ తనని భయపెడుతున్నాడు. ఇట్టి విషయం గురించి షీ టీం ఎల్బీనగర్ వారిని సంప్రదించగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి పంపడమైనది.బాల్య వివాహం నిలుపుదల(చైల్డ్ మ్యారేజ్ ):మీర్ పేట్ లో బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందడంతో షీ టీం వనస్థలిపురం వెంటనే స్పందించి డీసీ పియు ( జిల్లా బాల-బాలికల సంరక్షణ విభాగం) అదికారులతో సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా మైనర్ బాలిక (17 సంవత్సరాలు ) కు ఆమె కుటుంబ సభ్యులు , 25 సంవత్సరాల వ్యక్తితో వివాహం జరిపిస్తున్నారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరం అని వారికి అవగాహన కల్పించి , బాల్య వివాహాన్ని అడ్డుకొని , మైనర్ బాలికకు బాల్య వివాహంనుంచి విముక్తి కల్పించడం జరిగింది. అవగాహన కార్యక్రమం: ఈ నెల డిసెంబర్ లో షీ టీమ్స్ రాచకొండ 133 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి , దాదాపు 18550 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు నేరాల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్... రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (08) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.డెకాయ్ ఆపరేషన్. టీమ్ కుషాయిగూడ, కుషాయిగూడ ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రోడ్డు మీద వెలుతున్న మహిళను, ఆడపిల్లలను వేధీస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 26 మంది పోకిరిలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది. అలాగే ఎల్‌బి నగర్, వనస్థలిపురం మరియు మల్కాజ్-గిరి ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి మహిళను, ఆడపిల్లలను వేదిస్తు ఇబ్బందులకు గురిచేస్తున్న పోకిరిలను 58 మంది అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది. ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన సామాజిక మాద్యమాల ద్వారా జరిగే దాడులు, లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు రాచకొండ పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు, సాటి ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ కూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని , రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా , లేదా ప్రాంతాల వారిగా %దీప్త్రశీఅస్త్రఅతీ ఖతీము%- 8712662598, చౌటుప్ప ల్ ఏరియా - 8712662599, ఇబ్రహీంపట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా -8712662601, ఎల్ బి నగర్ ఏరియా -8712662602, మల్కాజ్గిరి ఏరియా -8712662603 వనస్థలిపురం ఏరియా 8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ రక్షణ విభాగం డి.సి.పి టి. ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, ఇన్స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ శాంతిప్రియ, రమ్యా ,శ్యామల గౌరి పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధికై సిపిఎం ప్రదర్శన..

**- రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు.. - జిల్లా సమగ్రాభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదు.. - కార్పొరేట్ల కోసం భూ చట్టాల్లో మార్పులు.. భూములు కోల్పోతున్న రైతులు - పేదలకు భూములు పంచుకుండా అభివృద్ధి సాధ్యం కాదు.. - ఏలూరు జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లా సమగ్రాభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. జిల్లాల విభజన అనంతరం ఏర్పడిన ఏలూరు జిల్లా మెట్ట, ఏజెన్సీ ప్రాంతాలతో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల మాదిరిగా వెనుకబడిన జిల్లాగా అభివృద్ధికి దూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరులో నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా మంగళవారం స్థానిక కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పేదలకు పంచేందుకు 16 రకాల ప్రభుత్వ భూములు 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 6 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ జరిగితేనే జిల్లాలో నిజమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం భూ చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. భూ యాజమాన్య హక్కు చట్టం వలన రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు పై తమకు అన్ని హక్కు పత్రాలు ఉన్న వాటిని ప్రభుత్వానికి సమర్పించి ఈ చట్టం ద్వారా తమ హక్కును నిరూపించుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ చట్టాల వలన రైతుల భూములు కోల్పోతారని అన్నారు. రైతుల భూములను కార్పొరేట్లకు కారు చౌకగా అప్పనంగా అప్పగించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ కోసం మాట్లాడడం లేదని తాత్కాలిక ఉపశమనంగా పథకాలు మాత్రమే ప్రకటిస్తున్నాయని చెప్పారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా గాలికి వదిలేసారని విమర్శించారు. మట్ట ప్రాంత భూములకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని అందుకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.**విద్య, వైద్య రంగాల పట్ల నిర్లక్ష్యం తగదు: ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి):** కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో అధిక ఫీజులు వసూలు చేయడం వలన పేదలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధి చేసి పేదలకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వలన పేదల పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని చెప్పారు. అన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో రోడ్లు అద్వాన్నంగా




ఉన్నాయని రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.**వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం:** జిల్లాలో ఆయిల్ పామ్, కొబ్బరి, కోకో, మామిడి, జీడి మామిడి,నిమ్మ, ఉద్యాన పంటలు విస్తీర్ణమే అధికంగా ఉందని చెప్పారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా రైతుల కనీస ధరలు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు సహజ వనరులు విస్తారంగా ఉన్న వాటిని వినియోగించి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.**జిల్లా సమగ్ర అభివృద్ధికై ఉద్యమం: సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఏలూరు జిల్లా** సమగ్ర అభివృద్ధి పై మేధావులతో, నిపుణులతో చర్చలు జరిపి నివేదిక తయారు చేసి దాని ఆధారంగా ఉద్యమాలు సాగిస్తామని ఆయన చెప్పారు. కొల్లేరు కాంటూరు ఐదు నుండి మూడు కు కుదించాలని డిమాండ్ చేశారు. ఎకో సెన్సిటివ్ జోన్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. ఆకట్టుకున్న సిపిఎం రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతుసదస్సుకు ముందు స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెయిన్ గేట్ నుండి ఆర్ఆర్ పేట మీదుగా కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపం వరకు సిపిఎం నిర్వహించిన రెడ్ షర్ట్ వాలంటీర్లకు కవాతు, ప్రజా ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలంటూ సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కళాకారుల డప్పుల నృత్యం, పాటలు ఆకట్టుకున్నాయి.సదస్సు వేదిక పైకి వక్తలను, ఆహ్వానితులను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ ఆహ్వానించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బి సోమయ్య, గుడిపాటి నరసింహారావు, పి. రామకృష్ణ,తామా ముత్యాలమ్మ, పి.మంగరాజు, ఎం. జీవరత్నం,తెల్లం దుర్గారావు,వై.నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ అధికారులతో డివిజన్ సమస్యలు, అభివృద్ధి పనులు సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మంగళవారం ఉదయం మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో డివిజన్ సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులు వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాలని, ప్రపోజల్ లో ఉంచిన పనులకు జాప్యం లేకుండా వీలైనంత త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ భరత్ నగర్‌లో సమస్యలు తెలుసుకున్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,భరత్ నగర్ వాసులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. అనంతరం బస్తి లో జరుగుతున్న డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణ పనులను రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలపై వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి పనులు సజావుగా సాగేలా చేశారు. కార్యక్రమంలో సాల బిక్షపతి గారు ,మేళ సత్తయ్య ,మంగ నాగరాజ్ , రవి గుప్తా ,ఈసకంపేట మల్ల రెడ్డి ఉల్చ రాజు ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,సుంకు శేఖర్ రెడ్డి ,పాలడుగు లక్ష్మణ్ , ప్రేమ్ ,సీను ,గంజాయి అర్చన ,రంగుల శేఖర్ , కృష్ణ పాల్గొన్నారు.

## నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో శ్రీ రాముడి అక్షింతల వితరణ



**తెలంగాణ వీణ/బాచుపల్లి:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సరఫరా చేసిన అక్షింతల వితరణ కార్యక్రమం మంగళవారం నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో వైభవంగా జరిగింది.మంగళ వాయిద్యాల నడుమ కాలనీ వీధుల్లో అక్షింతలతో కూడిన కలశాన్ని ఊరేగిస్తూ గడపగడపకు అక్షింతలను అందించారు. కాలనీ మహిళలు జ్యోతులతో హారతులు పట్టి అయోధ్య రాముడి అక్షంతలను పొందారు.శ్రీరాముడి అక్షింతలను స్వీకరించే క్రమంలో మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.కాలనీలోని సబ్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు అన్ని రోడ్ల మీదుగా కొనసాగించి ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఊరేగింపు కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య,దామెర జగదీశ్వర్ గుప్తా,మందడి మారుతి కుమార్,మహేష్, మల్లికార్జున్,రాము యాదవ్, గోవిందరావు,రమేష్,శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి,దాలి నాయుడు, ప్రసాద్,విశ్వహిందూ పరిషత్ సభ్యులు వాణితో పాటు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజానికి దిశ నిర్దేశం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని, వాస్తవాలను వెలికితీయడంలో ముందు వరుసలో ఉందని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సైనిక్ పూరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 'దిశ' క్యాలెండర్ ఆవిష్క రించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'దిశ' దినపత్రిక జర్నలిజంలో ఎన్నో సంచలనాలకు కేరాఫ్గా మారిందని కొనియాడారు. ప్రజలు పత్రికను ఎంతో ఆదరిస్తున్నారని తెలిపారు. మిగతా పత్రికల మాదిరిగా కాకుండా ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఉప్పల్ దిశ రిపోర్టర్ శ్రవణ్ యాదవ్, పిల్లి నాగరాజు, రాజవర్ధన్, పవన్ కుమార్, అరటికాయల వంశీ, వేమూరు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ లేడీస్ హాస్టల్ గోడ దూకిన ఆగంతకుడు ఆరెస్టు



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్లోని లేడీస్ హాస్టల్ గోడ దూకిన ఓ అగంతకున్ని ఉస్మానియా యూనివర్సిటీ అరెస్టు చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఓయూ ఏసిపి సైదయ్య. ఇన్స్పెక్టర్ ఆంజనేయులుతో కలిసి పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఓయూ క్యాంపస్‌లోని వీసి లాడ్జ్ వెనకాల బస్తీలో నివాసం ఉండే జంగా రాజు (24) గత కొంత కాలంగా ఓయూ హాస్టల్స్లో వర్కర్గా పని చేసి మానేసాడు. జులాయిగా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఓయూ వీసీ లాడ్జ్ సమీంలో పీహెచ్ఎ విద్యార్థినీల హాస్టల్ ఉంది. రాజు నివసిస్తున్న బస్తీ ఈ హాస్టల్ వెనకాలే ఉంటుంది. గత కొన్ని రోజుల నుంచి రాజు లేడీస్ హాస్టల్ వెనకాల గోడ ఎక్కి అమ్మాయిలనుచూస్తూ సంతృప్తి చెందుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 3న సాయంత్రం 6 గంటల తరువాత రాజు లేడీస్ హాస్టల్ గోడపై నిల్చుని విద్యార్థినీలను చూస్తున్నాడు ఇదే సమయలలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది అటువైపు రావడంతో వారిని చూసిన రాజు హాస్టల్ గోడ దూకి పారిపోయాడు. అతను పారిపోతూ తన చెప్పును అక్కడే జారడిచాడు. ఈ మేరకు హాస్టల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో సీసీ కెమెరాల ఆధారంగా రాజును వీసీ లాడ్జ్ వెనకాల బస్తీలో పట్టుకున్నారు. స్టేషనక్కు తీసుకెళ్లి విచారించగా నేరం అంగీకరించారు. రాజుపై ట్రెస్ పాస్ వంటి పలు కేసులు నమోదు చేశామన్నారు. రాజును పట్టుకున్న సట్ ఇన్స్పెక్టర్ కాశయ్య బృందాన్ని ఏసిపి సైదయ్య అభినందించారు.

## రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మంగళవారం మల్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి రావడం జరిగింది లక్ష్మారెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది తర్వాత ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ రెడ్డి సంఘం నా విజయంలో కీలకపాత్ర వహించిందని సంఘం కోసం నా శాయా శక్తుల పని చేస్తానని సంఘం ముందుకు పోవడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లాపూర్ రెడ్డి సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమ శ్రీనివాస్ రెడ్డి గుడి గోపురం ముత్యంరెడ్డి ఆలేటి భాస్కర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి రామ్ రెడ్డి తిరుపతి రెడ్డి జనార్దన్ రెడ్డి మల్లారెడ్డి రజినీకాంత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరినాథ్ రెడ్డి వెంకట్ రెడ్డి రాజిరెడ్డి కొత్త మల్లారెడ్డి పాల్గొన్నారు.

## సమస్యలను నివారణకు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**తెలంగాణ వీణ/ఉప్పల్:** మంగళవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఫేస్ 2 కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. కాలనీలోని ప్రధాన సమస్యలైనా డ్రైనేజ్, రోడ్లు, త్రీఫేస్ కరెంట్, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు, రోడ్డుకు ఇబ్బందికరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విడతల వారిగా ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఎప్పటి కప్పుడు కాలనీ శుభ్రపరచుకునే విధంగా చూసుకునే బాధ్యత శానిటేషన్ డిపార్ట్మెంట్ చూసుకోవాలని,డ్రైనేజ్ సంబంధిత సమస్య , త్రీఫేస్ కరెంటుకు సంబంధిత చర్యలు, వెంటనే చెట్ల కొమ్మలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాకేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రణధీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి స్ స్ అజిముద్దీన్, జవాన్ రామచందర్,హార్టికల్చర్ సూపర్వైజర్ రాజేష్, చైతన్య నగర్ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురామ్ నేత, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, నాయకులు శ్రావణ్ రెడ్డి మరియు కాలనీ గౌరవాధ్యక్షులు జ్ఞానేశ్వర్ గౌడ్, అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సికిందర్ రెడ్డి, కోశాకాధికారి జంగయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, సలహాదారులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు సుహాసిని, దీప, రాజేందర్, లక్ష్మీనారాయణ, చలపతి రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెస్లీ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకము ఆకస్మిక తనిఖీ



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంగళవారం వెస్లీ స్కూల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి సాయిజెన్ శేకర్, మల్లేష్ యాదవ్, విటల్ యాదవ్ అశ్వద్ధామ రెడ్డి కట్ట బుచ్చన్న గౌడ్ మారయ్య బాలమణి కామేశ్వరి లక్ష్మి ప్రీతి రెడ్డి భారతమ్మ సుజాత నాయక్ గుండు రమేష్ బాలు నాయక్ స్వామి షేక్ రఫీక్ మక్తాల శేఖర్ గౌడ్ చంద్రశేఖర్ అర్జున్ కిట్టు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజలక్ష్మి,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్‌లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని న్యూ రాంనగర్ కాలనీలో నూతనంగా వేయించిన మంచినీటి పైపులైన్ తో అస్తవ్యస్తంగా మారిన సిసి రోడ్లను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, పర్యటనలో అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కి పురాతనమైన సీవరేజ్ పైప్ లైన్లను నూతన పైపులైన్లతో మార్చాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.వెంటనే స్పందిస్తు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులకు పాడైపోయిన సిసి రోడ్లకు కొత్త ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా, అదేవిధంగా నూతన సీవరేజ్ పైప్ లైన్ ల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జలమండలి అధికారులకు ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి జలమండలి అధికారులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, రామచందర్ బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, బోలెం లక్ష్మణ్,కాలనీఅసోసియేషన్ సభ్యులు వెంకటాచారి, కే రవీందర్, భాస్కర్ రెడ్డి,బాల నరసింహ,అనిల్,మల్లేష్,రుక్మారెడ్డి, శ్రీకాంత్, వినయ్, గట్టయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇంటింటికీ అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** షాపూర్ నగర్‌లో అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షతలను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ గారు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. అంతకుముందు అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షతలను షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో రామ భక్తుల చేతుల నుండి కుటుంబ సమేతంగా స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శ్రీరాముని పూజిత అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేయడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని, రఘురాముని ఆశీస్సులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని, దేశమంతా రామమయం కావాలని ఆకాంక్షించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామ మందిరం ప్రారంభోత్సవం అవు తున్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కొమరవెల్లి పాలకమండలి చైర్మన్ పతకం లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము సైనిక్ పూరి లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కొమురవెల్లి దేవస్థానం పాలక మండలి నూతన చైర్మన్ పర్పటకం లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** రేణుక ఎల్లమ్మ దేవస్థానం రాఘవేంద్ర నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఎన్నికల ముందు ఇదే ఆలయంలో ఎన్నికల్లో విజయం సాధించాలని మొక్కుకోవడం జరిగింది కోరుకున్నట్లుగానే ఉప్పల్ నియోజకవర్గం నుండి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచిన సందర్భంగా మోక్కు తీసుకోవడానికి మంగళవారం రేణుక ఎల్లమ్మ టెంపుల్ కి రావడం జరిగింది.ఆలయ కమిటీ సభ్యులు బండారు లక్ష్మారెడ్డి కి స్వాగతం పలికి సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ఆలయ కమిటీ సభ్యులు సిఎస్ మల్లేష్ రామ్ రెడ్డి సత్తయ్య ముత్యం రెడ్డి యాదగిరి అశ్వద్ధామ రెడ్డి కట్ట బుచ్చన్న గౌడ్ సంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై సమీక్షా

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** రానున్న ఎన్నికలకు సంబంధించిన సన్నద్ధత,ఓటర్ల జాబితాపై మంగళవారం విజయవాడలోని నోవాటెల్ హెటల్లో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో ఎన్నికల సంఘం ప్రధానకమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ సమీక్షించారు. ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి హాజరయ్యారు.

## సింగరేణి సీఎండి బలరాంకు శుభాకాంక్షలు



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాంకు కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలో బలరాంకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని కార్మికుల సంక్షేమం సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. కార్మికుల సంక్షేమం సొంతింటి నిర్మాణం కొరకు ప్రణాళికలు చేయాలని కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కూనంనేనితోపాటుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు వంగ వెంకట్ రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

## యువతకు ఉచిత శిక్షణ

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్న ట్లు స్థానిక డి.యల్.టి.సి ప్రధానాచార్యుడు ఎస్.ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్ కోర్సు లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వ నున్న ట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 -35 ఏళ్ల లోపు వారు అర్హులని ఆయన తెలిపారు.చివరి తేదీ 20-01- 2024.వివరాలకు ... 9493482414 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## నిత్యాన్నదాని ట్రస్ట్‌కు లక్ష విరాళం



**తెలంగాణ వీణ/ద్వారక తిరుమల:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదానం ట్రస్ట్ కు ఓ భక్తుడు రూ 1లక్ష 1వెయ్యి116/-లు విరాళాన్ని సమర్పించారు.అతిలి గ్రామానికి చెందిన చెనుమోలు వెంకటేశ్వరరావు సభ్యులు మంగళవారం ఉదయం శ్రీ స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆఫీసు వద్ద విరాళాన్ని సమర్పించారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు విరాళ పత్రము స్వామివారి ప్రసాదాలు అందించి అభినందనలు తెలిపారు.

## 25వ తేదీలోపు బహుళార్థ ప్రయోజన గిడ్డంగులు నిర్మాణం పూర్తిచేయాలి

**- జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలో ఈనెల 25వ తేదీ నాటికి 43 బహుళార్ధ ప్రయోజన గిడ్డంగులు నిర్మాణం పూర్తీ చేయడంతోపాటు 18 గిడ్డంగులు డ్రయింగ్ యార్డ్ తో సహా పనులు పూర్తికావాలని మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , సంబంధిత కాంట్రాక్టర్లను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం ఏలూరు జిల్లా నందు పేజ్ - 1 లో నిర్మించుచున్న బహుళార్ధ ప్రయోజన గిడ్డంగులు పురోగతిని కాంట్రాక్టర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మార్కెటింగ్ డిపార్టుమెంటు, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ డిపార్టుమెంటు, జిల్లా సహకార అధికారి, ఏలూరు, నూజివీడు డివిజన్ల డివిజనల్ సహకార అధికారి తదితరులతో సమీక్షించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. లేనిచో బిల్లులు పేమెంట్ ప్రక్రియకు ఆలస్యం అవుతుందని, దానిని అధిగమించేందుకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, రానున్న 15 రోజులలో పై లక్ష్యాన్ని పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఏలూరు జిల్లా నందు ఫేజ్ - 1 లో 43 గిడ్డంగుల నిర్మాణానికి గాను 41 గిడ్డంగులు వివిధ దశల్లో నిర్మాణములో ఉండగా అందులో 18 గిడ్డంగుల నిర్మాణం పూర్తి కాగా, 2 గిడ్డంగులు మాత్రమే డ్రయింగ్ యార్డ్ తో సహా పూర్తి అయినవని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

## అయోధ్య శ్రీ రామ అక్షింతల వితరణ విషయంలో దాడి

**- క్రిస్టియన్ కుటుంబం అక్షింతల వితరణ జరగనివ్వను అని దాడికి పాల్పడ్డారు**





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పలుగుగడ్డ గ్రామంలో అయోధ్య శ్రీ రామ అక్షింతల వితరణ కార్యక్రమంలో క్రిస్టియన్ కుటుంబం అక్షింతల వితరణ జరగనివ్వను అని దాడికి పాల్పడ్డారు. శ్రీరాముడు పుట్టిన దేశంలో శ్రీ రామ జన్మభూమిలో శ్రీరామ చంద్రుని భవ్యమైన మందిరాన్ని నిర్మాణం జరిగి ఆ యొక్క స్వామివారి అక్షింతలు వితరణ చేస్తుండగా క్రైస్తవులు వితరణ చేసే భక్తులపై దాడిని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తోంది ఇలాంటి దాడులు మళ్లీ ఎక్కడైనా జరుగుతే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు ఆందోళన చేపట్టి మేము కూడా దాడికి పాల్పడే అవసరం ఎంతైనా ఉంది . క్రైస్తవులు పెరిగితే హిందూ దేశంలో ఉన్న హిందూ సమాజానికే రక్షణ లేకుండా పోతుంది హిందూ సమాజం ఇప్పటికైనా సంఘటితమై మేలుకోవాలని చెప్పి విశ్వహిందూ పరిషత్ సూచిస్తుంది. నిందితులకు కచ్చితంగా కఠినమైన చట్టపరమైన చర్యలుతీసుకోవాలనిచెప్పివిశ్వహిందూ పరిషత్ సిద్దిపేట జిల్లా డిమాండ్ చేస్తుంది అని తెలియజేశారు.

## జిల్లాలో కోడి పందాలు, జూద క్రీడలు నిషేదం...

**- కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు... - హైకోర్టు ఉత్తర్వులు కచ్ఛితంగా అందరూ పాటించాలి - కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు 2016 లో జారీ చేసిన ఉత్తర్వులు మేరకు కోడి పందాలు, బెట్టింగులు నిర్వహించుట, ప్రోత్సహించుట, పాల్గొనుట చట్టవిరుద్ధమని కలెక్టర్ పేర్కొన్నారు. సదరు ఉత్తర్వులను అతిక్రమించినచో సంబంధిత చట్టముల ప్రకారం శిక్షార్హులని హెచ్చరించారు. ఏలూరు జిల్లాలో ఎవరైనా పై ఉత్తర్వులను అతిక్రమించిన ఎడల సదరు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం. 08812-224519, సదరు విషయంపై తీసిన ఫొటోలు, వీడియోలను వాట్సాప్ నెం. 9491041428 కు పంపవలసిందిగా కోరారు. అదే విధంగా ఏలూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్పీ కార్యాలయం-9550351100, ఏలూరు ఆర్డిఓ కార్యాలయం - 08812-232044 , నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం , 08656-232717, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కార్యాలయం, 8500668001 నెంబర్లకు సమాచారం అందించవచ్చన్నారు.

## సింగరేణి చైర్మన్‌ను కలిసిన మద్దెల బృందం



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** నూతనంగా సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన బలరాం నాయక్ ని మంగళవారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సంఘ సభ్యులు కలిసి సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ బలరాం నాయక్ నూతన బొగ్గు బావులు నూతన ప్రాజెక్టులు నెలకొల్ప బడి నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని అంతేగాక దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సింగరేణి సంస్థలోని కార్మిక సమస్యలన్నీ సత్వరమే పరిష్కరింపబడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విశ్రాంత సింగరేణి జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు రాష్ట్ర చర్మకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుకూసపాటి శ్రీనివాస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పరిపాలన: డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులను ప్రారంభించిన జడ్పీ సీఈఓ సుబ్బారావుమహిళా భాగస్వామ్యంతో సమాజ అభివృద్ధి అన్న పీడీ డి.ఆర్.డి.ఏ విజయరాజు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ పరిపాలన జరుగుతే నిజమైన గ్రామ స్వరాజ్యమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శికత తీసుకురావడానికి, ప్రజా భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు జరపాలన్న ప్రభుత్వ ఉద్దేశం ఈ శిక్షణ తరగతుల ద్వారా సిబ్బంది నెరవేర్చాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమీషనర్ శ్రీమతి సూర్యకుమారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు విస్తరణ అధికారులకు, మండలం ప్రజా పరిషద్ పరిపాలన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, మండలస్థాయి కోఆర్డినేటర్స్ కు రెండు రోజులు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని జడ్పీ సీఈఓ వెంకట సుబ్బారావు ప్రారంభించారు. సందర్భంగా జిల్లాస్తాయి అధికారులు పాల్గొని శాఖలవారీగా అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలుపై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ విజయరాజు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు తయారిలో మహిళా భాగస్వామ్యం ఉండాలన్నారు. పీడీ గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ రాము మాట్లాడుతూ ఉపాధి గ్రామీణ హామీ పథకం సమర్థవంతంగా గ్రామ స్థాయిలో జరగాలంటే ముందస్తు ప్రణాళికలు అవసరం అన్నారు. శిక్షణ తరగతులలో, నగదు రహిత కార్యక్రమాలు, ప్రజా ప్రణాళిక ఉద్యమం యొక్క లక్ష్యాలు, ప్రణాళికలు తయారిలో అధికారుల పాత్ర, గ్రామ పంచాయతీ ఫంక్షనల్ కమిటీలు ఏర్పాటు, జిపిడిపి యొక్క అమలు నివేదిక, బాల సభ, మహిళా సభ నిర్వహణ, ఈగ్రామస్వరాజ్ తదితర అంశాలుపై సిబ్బందికి శిక్షణ తరగతులలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ ప్రత్సంగి రాజు, డి.యల్.పి.ఓలు చంద్ర శేఖర్, రాజాఉల్లాహ్, సుందరి, డిపియం పులి వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి సమ ప్రాధాన్యత

**- వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి, రాజ్ కుమార్**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం రెండింటికీ సమ ప్రాధాన్యతనిస్తూ గుర్తింపు సంఘ భాద్యతను నెరవేరుస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం శేషగిరిభవన్ నందు జరిగిన యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్, కార్పొరేట్ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశానికి వారి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. గడిచిన ఆరేళ్ళ బీఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ హయాంలో కార్మికులకు ఎలాంటి న్యాయం జరగకపోగా పైరవీలతోనే కాలం వెళ్లదీశారని విమర్శించారు. ఒక్క కొత్త భూగర్భ గని ప్రారంభించలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఇష్టారాజ్యంగా సింగరేణి సొమ్మును, కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టడం మినహా గత గుర్తింపు సంఘం సంస్థకు, కార్మికులకు చేసిన మేలు ఏమిలేదన్నారు. కొత్త భూగర్భ గనులు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు, కార్మికులకు సొంతింటి కల అమలు, కార్మిక చట్టాలు, హక్కుల రక్షణే ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. యాజమాన్యానికి అన్నివిధాలా సహకరిస్తూ సంస్థను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమత సంకల్పం

**- నేడే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు**

**- పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవాలి**

**- నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** సామాజిక సమత సంకల్పం... జనవరి 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని "సామాజిక న్యాయ మహా శిల్పం " పేరుతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆవిష్కరించనున్నారని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ తెలిపారు.ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల10వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఇంటర్మీడియేట్ ఆ పై చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మరియు 26 సంవత్సరాల వయసు దాటిన యువతి యువకులకు వేరువేరుగా వకృత్వ పోటీలు నిర్వహించబడును.పోటీలో నెగ్గిన విజేతలకు మొదటి బహుమతిగా మూడువేల రూపాయలు రెండో బహుమతిగా వెయ్యి రూపాయలు వెలసి 8 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వబడును. మరియు ఏలూరు నగర కార్పొరేషన్ చే ప్రశంసా పత్రము బహుకరించడం జరుగుతుందన్నారు.కనుక నగరంలోని విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు ఈ క్రింది అంశాలపై మాట్లాడేందుకు సమాయత్తం కావలసిందిగా కోరారు. ఆసక్తి గల వారు తమ పేర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అండ్ మేనేజర్ పి కృష్ణమూర్తి వారికి ఈనెల 10 వ తేది ఉదయం 10.00 గంటల లోపు అందజేసి నమోదు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియేట్ మరియు ఆపై విద్యార్థులకు ఎ ఆర్థికవేత్త గా అంబేద్కర్, విద్యార్థినులకు సామాజిక ఉద్యమ కారునిగా అంబేద్కర్, మరియు యువకులకు - అంబేద్కర్, కుల నిర్మూలన - యువతులకు ఎ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణం అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. అదే విదంగా 8 నుంచి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థులకు ఎఅంబేద్కర్ ఆలోచనలు, విద్యార్థినులకు ఎ అంబేద్కర్ రచనలు, ముఖ్యాంశాలపై పోటీలు నిర్వహించబడతాయన్నారు.

## కార్మిక వర్గానికి అండగా ఉంటాం

**- సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసుకొస్తాం - పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తాం - జర్నలిస్టుల ఇంటి కల నెరవేరుస్తాం**

**- ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేయడంతో పాటు సింగరేణి కార్మిక వర్గానికి అండగా ఉంటామని శాసనసభ్యులు కూనంనేనీ సాంబశివరావు అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో శ్రీకారం చుట్టానన్నారు. కొత్తగూడెంలోని బైపాస్ హరిత హోటల్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో ఎంతోమంది మహానుభావులు కార్మిక నాయకులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించారన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ పై అపార నమ్మకంతో గెలిపించిన కార్మిక సమస్యలపై పోరాడి వారి జీవితాలకు వెలుగు బాటలు వేస్తామన్నారు. సింగరేణిలో బొగ్గు తరిగిపోతున్న ఈ సమయంలో కొత్త బావులకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. సింగరేణి సంస్థలు ఏఐటీయూసీ ఆవిర్భవించి 84 సంవత్సరాలు కాలం పూర్తయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పనిచేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో సిపిఐ పార్టీ సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ముందుంటుందని చెప్పారు. నేటి సమాజంలో కామ్రేడ్ల పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని జంట పట్టణాలైనా పాల్వంచ కొత్తగూడెం రెండు ప్రాంతాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. ఎంతోకాలంగా జర్నలిస్టులు వేచి చూస్తున్నా ఇళ్ల స్థలాల పరిష్కారం కొరకు త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి రాజకుమార్ వంగా వెంకట్ వీరస్వామి కృష్ణమూర్తి మండల కార్యదర్శులు చంద్రగిరి శ్రీనివాసరావు భూక్యా దస్రు వాసిరెడ్డి మురళి సిపిఐ జిల్లా నాయకులు దుర్గారాశి వెంకన్న గెద్దాడి నగేష్ కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేను వచ్చేస్తున్నా.. ఇంగ్లండ్ సిరీస్‌కు అందుబాటులో ఉన్నా: షమీ



దక్షిణాఫ్రికా పర్యటనకు దూరమైన భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. స్వదేశంలో జరుగబోయే ఇంగ్లండ్ సిరీస్‌కు అందుబాటులో ఉంటానని మంగళవారం ఈ స్పీడ్‌స్టర్ ప్రకటించాడు. 'టెస్టులు, టీ20ల్లో ఆడుతా. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నా' అని షమీ తెలిపాడు.అంతేకాదు మేనేజ్‌మెంట్ కోరితే ఈ ఏడాది వెస్టిండీస్, అమెరికా వేదికగా జరుగబోయే టీ20 వరల్డ్ కప్‌లోనూ ఆడాలని ఉందని వెల్లడించాడు. 'టీ20ల విషయానికొస్తే.. నేను పొట్టి ఫార్మాట్ జట్టులో ఉంటానా? లేదా? అని సందేహం ఉండేది. కానీ, ప్రపంచ కప్ ముందు ఐపీఎల్ ఉంది. స్క్వాడ్‌ను ఎంపిక చేసేందుకు ఈ టోర్నీ ఎంతో ఉపయోగపడుతుంది. ఒకవేళ మేనేజ్‌మెంట్ కోరితే పొట్టి ప్రపంచ కప్‌లో ఆడుతా' అని షమీ తెలిపాడు.వరల్డ్ కప్ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న షమీ ప్రస్తుతం బెంగళూరులోని క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్‌కు మెరుగులు దిద్దుకుంటున్నాడు. దాంతో, అతడు తొలి రెండు టెస్టులకు దూరమయ్యే అవకాశముందనే వార్తలు వినిపించాయి. దాంతో, షమీ లేకుంటే ఎలా? అంటూ ఫ్యాన్స్ ఒకింత ఆశ్చర్యపోయారు. ఈ నేపథ్యంలో షమీ తనంతట తానుగా నేను వచ్చేస్తున్నానంటూ టీమిండియాకు తీపి కబురు చెప్పాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జనవరి 25న భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు జరుగనుంది.

## ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో సింధు, ప్రణయ్



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు మళ్లీ కోర్టులో అడుగుపెట్టనుంది. గాయం కారణంగా ఫ్రెంచ్ ఓపెన్ నుంచి వైదొలిగిన ఆమె ప్రతిష్ఠాత్మక ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్ లో బరిలోకి దిగనుంది. మలేషియాలో ఫిబ్రవరి 13 నుంచి జరిగే ఈ టోర్నీకోసం మంగళవారం భారత బ్యాడ్మింటన్ సమాఖ్య ఆట గాళ్ల జాబితాను ప్రకటించింది.థామస్ కప్(2022) విజేతలు, ఆసియా గేమ్స్(2023)లో వెండి పతకం సాధించిన షట్లర్లను ఎంపిక చేసింది. మహిళల విభాగానికి సింధు నేతృత్వం వహించనుండగా.. పురుషుల బృందాన్ని స్టార్ ఆటగాళ్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్‌లు నడిపించనున్నారు.

## 'అర్జున' అందుకున్న షమీ.. ఇప్పటివరకు ఎంతమంది క్రికెటర్లు ఈ అవార్డు తీసుకున్నారో తెలుసా..?



టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ మంగళవారం ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా క్రీడలలో ప్రభుత్వం అందజేసే రెండో అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డును అందుకున్నాడు. గత కొన్నాళ్లుగా టీమిండియా తరఫున నిలకడగా రాణిస్తున్న షమీ.. గత నాలుగేండ్లుగా అంతర్జాతీయ స్థాయిలో 127 వికెట్లు పడగొట్టాడు. ఇక గతేడాది భారత్ వేదికగానే జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో 24 వికెట్లు సాధించాడు. షమీ అర్జున అవార్డు అందుకున్న నేపథ్యంలో ఇప్పటిదాకా ఎంతమంది క్రికెటర్లు ఈ ఘనత సాధించారు..? వారి వివరాలు ఇక్కడ చూద్దాం.భారత క్రికెట్ జట్టులో అర్జున అవార్డు అందుకున్నవారిలో షమీ 58వ క్రికెటర్. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న క్రికెటర్లలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అజింక్యా రహానే, అశ్విన్, ఛతేశ్వర్ పుజారా, రవీంద్ర జడేజాలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. 1961 నుంచి అర్జున అవార్డు అందుకున్న క్రికెటర్లు వీళ్లే..

## ఆర్సీబీకి ఆడాలని బెదిరించాడు.. ఐపీఎల్ ఫౌండర్‌పై మాజీ పేసర్ సంచలన వ్యాఖ్యలు



భారత జట్టు మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ తనను భయపెట్టాడని, కెరీర్ నాశనం చేస్తానని బెదిరించాడని ప్రవీణ్ అన్నాడు. 'ది లలన్‌టాప్' అనే యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో ఈ స్వింగ్ బౌలర్ మట్లాడుతూ.. ఐపీఎల్ ఆరంభ సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కాంట్రాక్టుపై సంతకం చేయకుంటే నా కెరీర్‌ను నాశానం చేస్తానని లలిత్ మోడీ బెదిరించాడని తెలిపాడు.'ఐపీఎల్ తొలి సీజన్‌లో ఆర్సీబీకి బదులు ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు ఆడాలనుకున్నా. ఎందుకంటే బెంగళూరు మా స్వస్థలానికి చాలా దూరం. పైగా నాకు ఇంగ్లీష్ బాగా రాదు. అక్కడి ఫుడ్ కూడా నాకు పెద్దగా నచ్చదు. అందుకనే మీరట్‌కు దగ్గర్లో ఉన్న ఢిల్లీ డేర్‌డెవిల్స్ ఫ్రాంచైజీకి ఆడాలని డిసైడ్ అయ్యా.అప్పుడు ఒకతను నన్ను కాంట్రాక్టుపై సంతకం చేయమన్నాడు. అయితే.. ఆ పేపర్స్ ఆర్సీబీ కాంట్రాక్టు సంబంధించినవని తెలిసి నేను ఒప్పుకోలేదు. దాంతో, లలిత్ మోడీ నన్ను పక్కకు పిలిచి.. బెంగళూరుకే ఆడాలని బెదిరించాడు. కాంట్రాక్ట్‌పై సంతకం పెట్టకుంటే నా కెరీర్ నాశనం చేస్తానని భయపెట్టాడు' అని 37 ఏండ్ల ప్రవీణ్ వెల్లడించాడు.ప్రవీణ్ కుమార్ 2007 నుంచి 2012 మధ్యలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా టీమిండియా తరఫున ఆరు టెస్టులు, 68 వన్డేలు, 10 టీ20లు మాత్రమే ఆడాడు. ఇక ఐపీఎల్ విషయానికొస్తే.. ఈ స్టార్ బౌలర్ ఆర్సీబీ, కింగ్స్ లెవన్ పంజాబ్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ లయన్స్ వంటి ఫ్రాంచైజీలకు ఆడాడు.

## 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' రేసులో కమిన్స్.. మహిళల విభాగంలో ఇద్దరూ మనోళ్లే

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' నామినీస్ పేర్లను ప్రకటించింది. మహిళల, పురుషుల క్రికెట్‌లో డిసెంబర్ నెలలో అదరగొట్టిన ముగ్గురిని పేర్లను వెల్లడించింది. పురుషుల విభాగంలో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, బంగ్లాదేశ్ పేసర్ తైజుల్ ఇస్లాం పోటీపడుతున్నారు. ఓటింగ్ అనంతరం ఈ ముగ్గురిలో విజేత ఎవరో ఐసీసీ ప్రకటించనుంది.ఇక మహిళల విషయానికొస్తే.. ఇద్దరు భారత క్రికెటర్లు ఈ అవార్డు రేసులో నిలిచారు. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్, స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మల మధ్య గట్టి పోటీ నెలకొంది. జింబాబ్వే బౌలర్ల ప్రీసియస్ మరంగే తొలిసారి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు బరిలో నిలిచింది.



## బౌలింగ్ త్రయానికి తీపి కబురు.. ఎన్‌వోసీకి ఒకే చెప్పిన బోర్డు



భారత పర్యటనకు ముందు అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. స్టార్ బౌలర్లు ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్‌లపై విధించిన ఆంక్షలను ఎత్తేసింది. ఐపీఎల్‌తో పాటు టీ20 లీగ్స్‌లో ఆడేందుకు ఈ ముగ్గురికి ఎన్‌ఓసీ ఇచ్చేందుకు అంగీకరించింది. అంతేకాదు సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా కట్టబెట్టేందుకు సిద్ధమైంది. అయితే.. దేశానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, అఫ్గన్ క్రికెట్ అవసరాలకు కట్టుబడి ఉండాలని ముజీబ్, నవీన్, ఫారుఖీకి తేల్చి చెప్పింది.అఫ్గనిస్థాన్ జట్టులో కీలకమైన ముజీబ్, నవీన్, ఫారుఖీలు నిరుడు తమకు సెంట్రల్ కాంట్రాక్ట్ వద్దని బోర్డుకు తెలిపారు. దాంతో, ఈ ముగ్గురికి దేశం కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమైనందున.. ఐపీఎల్‌తో పాటు ఇతర ఫ్రాంచైజీ లీగ్స్‌లో ఆడకుండా వీళ్లపై బోర్డు రెండేండ్ల పాటు నిషేధం విధించింది. గతంలో ఈ ముగ్గురికి ఇచ్చిన ఎన్‌ఓసీని ఏసీబీకి చెందిన ప్రత్యేక కమిటీ రద్దు చేసింది.అంతేకాదు వీళ్లకు ఏడాది పాటు సెంట్రల్ కాంట్రాక్ట్ ఇవ్వకూడదని తీర్మానించింది. అయితే.. ఈ ఏడాది వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్‌లో అఫ్గన్ జట్టుకు ఈ ముగ్గురు చాలా కీలకం. అందుకనే వీళ్లపై ఆంక్షలు ఎత్తేయాలని బోర్డు పెద్దలు నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.ఐపీఎల్‌లో ముజీబ్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు, ఫారూఖీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతుండగా.. నవీన్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. వీళ్లతో పాటు అఫ్గన్ టీ20 సారథి రషీద్ ఖాన్, యంగ్‌స్టర్ నూర్ అహ్మద్‌లు గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఐపీఎల్ 17వ సీజన్ షురూ కానుంది.

## నిద్రలోనే ప్రాణాలు విడిచిన జర్మనీ ఫుట్‌బాల్ దిగ్గజం.. శోకసంద్రంలో ఫ్యాన్స్



ప్రపంచ ఫుట్‌బాల్‌లో మరో విషాదం నెలకొంది. జర్మనీ ఫుట్‌బాల్ దిగ్గజం ఫ్రాంజ్ బెకెన్‌బౌర్ కన్నుమూశాడు. రెండుసార్లు ఫిఫా వరల్డ్ కప్ చాంపియన్ అయిన ఫ్రాంజ్ 78 ఏండ్ల వయసులో నిద్రలోనే తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద వార్త చెవినపడంగానే అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారు.వెస్ట్ జర్మనీ కెప్టెన్‌గా 1974లో వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న ఫ్రాంజ్.. 1990లో కోచ్‌గా ప్రపంచ కప్ ట్రోఫీని ముద్దాడాడు. అంతేకాదు 1972లో ప్రతిష్ఠాత్మకమైన యూరో చాంపియన్‌షిప్ ట్రోఫీ విజేతగా నిలిచాడు. జర్మనీ లీగ్‌లో ఐదుసార్లు టైటిళ్లు కొల్లగొట్టిన ఘనత ఫ్రాంజ్ సొంతం.ఫ్రాంజ్ వెస్ట్ జర్మనీ తరఫున 104 మ్యాచ్‌లు, బేర్న్ మ్యునిచ్ తరఫున 400లకు పైగా మ్యాచ్‌లు ఆడాడు. కెరీర్ ఆసాంతం ఆయన 582 మ్యాచ్‌లు ఆడాడు. రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవతారమెత్తిన ఫ్రాంజ్ తన ముద్ర వేశాడు. కోచ్‌గా అనుభవం లేకపోయినా వెస్ట్ జర్మనీని వరుసగా రెండు పర్యాయాలు(1986, 1990) ఫైనల్స్‌కు చేర్చాడు.దాంతో ఫుట్‌బాల్ చరిత్రలోనే ఆటగాడు, కోచ్‌గా వరల్డ్ కప్ ట్రోఫీ గెలిచిన రెండో వ్యక్తిగా ఫ్రాంజ్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు బ్రెజిల్ లెజెండ్ మరియో జగల్లో.. ప్లేయర్, మేనేజర్‌గా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకున్నాడు. బాధాకరమైన విషయం ఏంటంటే..? రెండు రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరూ కన్నుమూశారు.

## లలిత్ మోడీ నా కెరీర్ నాశనం చేస్తానన్నాడు: టీమిండియా ఆటగాడి ఆరోపణ

తన కెరీర్‌ను నాశనం చేస్తానని బెదిరించాడని.. ఐపిఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీపై టీమిండియా బౌలర్ ప్రవీణ్ కుమార్ సంచలన అరోపణలు చేశాడు. ఐపిఎల్ తొలి సీజన్ లో తనపై లలిత్ మోడీ బెదిరింపులకు పాల్పడ్డాని ప్రవీణ్ కుమార్ చెప్పాడు.ఢిల్లీ డేర్ డెవిల్స్ జట్టు తరఫున తాను ఆడాలనకున్నానని.. కానీ, లలిత్ మోడీ.. అందుకు ఒప్పుకోకుండా తాను చెప్పినట్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున ఆడాలని ప్రెజర్ పెట్టాడని తెలిపాడు. అందుకు ఒప్పుకోకపోతే తన కెరీర్ ను నావనం చేస్తానని బెదిరించాడని ఆరోపించాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు పెద్ద దూమారం లేపుతున్నాయి. దీనిపై లలిత్ మోడీ ఇంకా స్పందిచలేదు.కాగా,



ఐపిఎల్ ప్రవీణ్ కుమార్..బెంగళూరు, పంజాబ్, హైదరాబాద్, గురజరాత్ ప్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. తర్వాత 2018లో అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు.

## చరిత్ర సృష్టించేనా.. నేడు భారత్, ఆస్ట్రేలియా మహిళల మూడో టీ20

**ముంబై:** ఆస్ట్రేలియాపై తొలి టీ20 సిరీస్ గెలించేందుకు భారత మహిళల జట్టు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో విజయం సాధించగా.. మంగళ వారం నిర్ణయాత్మక ఫైనల్ జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి కంగారూలను చిత్తుచేసి న హర్మన్‌ప్రీత్ బృందం.. రెండో మ్యాచ్‌లో అదే జోరు కొనసాగించలేకపోయింది. తాజా సీజన్‌లో టెస్టు విజయా లు సాధించడంతో పాటు.. వన్డేల్లో కాస్త పోరాడిన టీమ్ ఇండియా.. ఆసీస్‌పై టీ20 సిరీస్ చేజిక్కించుకోవాలని పట్టుదలతో ఉంది.

# సురేశ్ గోపి కూతురు పెళ్లికి హాజరుకానున్న ప్రధాని మోదీ



**త్రిసూర్:** మలయాళం నటుడు, రాజ్యసభ మాజీ ఎంపీ సురేశ్ గోపి కూతురు భాగ్య పెళ్లి ఈ నెల 17వ తేదీన జరగనున్నది. ఆ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. గురువయూర్ ఆలయంలో ఆ పెళ్లి జరగనున్నది. ఆ రోజు ఉదయం 8 గంటలకు గుడిలో దైవ దర్శనం తర్వాత ప్రధాని మోదీ అక్కడే జరగనున్న వివాహ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మళ్లీ కొచ్చి చేరుకుంటారు. ఇప్పటికే ఆలయం వద్ద సెక్యూర్టీ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఆ రోజున పెళ్లికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమిత్ షా రాకపై కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో సెక్యూర్టీ ఏర్పాట్లు జరగనున్నట్లు అధికారులు చెప్పారు. త్రిసూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా నటుడు సురేశ్ గోపి ఈసారి బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేశ్ గోపి కూతురు భాగ్య.. వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ను గురువాయూర్ ఆలయంలో పెళ్లి చేసుకోనున్నది. జనవరి 20వ తేదీన తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో రిసెప్షన్ జరుగుతుంది.

# మహేశ్‌బాబు 'గుంటూరు కారం' టికెట్ల పెంపున ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..!

'గుంటూరు కారం' సినిమా టికెట్ల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు నటించిన చిత్రం సంక్రాంతి సందర్భంగా ఈ నెల 12న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చిత్రం మేకర్స్ బెనిఫిట్ షోలు, ధరల పెంపు కోసం ప్రభుత్వం అయితే గత నెలలో గుంటూరు కారం మూవీ టికెట్ల ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి సినిమా నిర్మాతలు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు సర్కారు అనుమతులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.65, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.100 పెంచేందుకు అంగీకరించింది.అలాగే బెన్‌ఫిట్ షోలకు అనుమతులు ఇచ్చింది. సింగిల్స్ స్క్రీన్స్‌లో రూ.65, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.100 ధరను పెంపునకు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఈ నెల 12న అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెలంగాణ వ్యాప్తంగా 23 చోట్ల బెనిఫిట్ షోలు వేసుకునేందుకు పర్మిషన్ ఇస్తూ జీవో జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 'గుంటూరు కారం' థియేటర్లలో ఆరు షోలు వేసుకునేందుకు సైతం అనుమతి లభించింది. జనవరి 12 నుంచి 18వ



వరకు తెల్లవారుజామున 4 గంటల షోకు ప్రభుత్వం సర్కారు అవకాశం ఇచ్చింది.

# పుట్టినరోజంటేనే భయమేస్తోంది.. అభిమానుల మృతిపై యశ్ ఆవేదన

ప్రముఖ కన్నడ నటుడు యశ్ పుట్టినరోజు నాడు.. కటౌట్స్ ఏర్పాటు చేస్తూ విద్యుదాఘాతానికి గురై ముగ్గురు అభిమానులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా బాధిత కుటుంబాలను యశ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.'అభిమానుల మరణ వార్త నన్ను చాలా బాధించింది. ఇలాంటిది జరుగుతుందని ముందే ఊహించే.. నా పుట్టినరోజు నాడు బ్యానర్లు, కటౌట్లు పెట్టడం మానేయాలని ఎన్నోసార్లు కోరాను. అభిమానులకు నేను చెప్పేది ఒక్కటే ప్రమాదాలను కొని తెచ్చుకోకండ. ఇకపై ఇలా ఫ్లెక్సీలు కట్టడం వంటి పనులు చేయడం మానేయండి. జీవితంలో సంతోషంగా ఉండండి. నేను ఇక్కడికి వచ్చేటప్పుడు కూడా కొందరు బైకులపై వేగంగా నా కారును వెంబడించారు. దయచేసి అలా చేయకండి. ఇలా ప్రమాదాలు జరుగుతుండటంతో నాకు పుట్టినరోజు వస్తోందంటేనే భయమేస్తోంది. చనిపోయిన వారిని



తిరిగి తీసుకురాలేం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాల బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటానని పేర్కొన్నారు. వారి వైద్య ఖర్చులు మొత్తం యశ్ చెల్లించినట్లు తెలుస్తోంది.కాగా, యశ్ నిన్న 38వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని గడగ్ జిల్లాలో కొందరు అభిమానులు నటుడి బ్యానర్ ఏర్పాటు చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో విద్యుదాఘాతానికి గురై ముగ్గురు అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.సినిమాల విషయానికొస్తే.. యశ్ ప్రస్తుతం 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ సినిమాలో సాయి పల్లవిని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. 'కేజీఎఫ్' లాంటి భారీ హిట్ తర్వాత యశ్ నటిస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# అతన్ని ప్రేమించా: హీరోయిన్ లక్ష్మీ మీనన్



తాను ఒకతన్ని ప్రేమించానని.. కానీ అతను వేరే పెళ్లి చేసుకున్నాడని తెలిపింది మలయాళి హీరోయిన్ లక్ష్మీ మీనన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మీరేవరినైనా ప్రేమించారా? అని అడగగా.. తన ప్రేమకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.స్కూల్‌లో తన క్లాస్ మేట్ ఒకతను నచ్చడంతో.. అతడిని ప్రేమించానని.. కొన్ని రోజుల తర్వాత అతని వద్దకు వెళ్లి ప్రేమిస్తున్నట్లు చెప్పానని..అయితే అతను వెంటనే అంగీకరించలేదని తెలిపింది. కొంత కాలం తర్వాత తన ప్రేమను అంగీకరించాడని చెప్పింది. అయితే, తామిద్దరం సినిమాలో లాగా తరచూ కలుసుకోవడం, బయటికి వెళ్లడం వంటివి చేయలేదనికాకపోతే అప్పుడప్పుడు మాట్లాడుకునేవారమని చెప్పింది. తర్వాత ఫోన్లలోనూ మాట్లాడుకునే వాళ్లమని తెలిపింది. అయితే, స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తైన తర్వాత ఇద్దరం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందని.. అలా మా మధ్య ప్రేమ కూడా తగ్గిపోయిందని వెల్లడించింది. ఇటీవల అతను పెళ్లి కూడా చేసుకున్నాడని తన తొలి ప్రేమ గురించి చెప్పుకొచ్చింది లక్ష్మీ మీనన్.ఇక, సినిమాల విషయానికి వస్తే.. లక్ష్మీ మీనన్, ఇటీవలే విడుదలైన చంద్రముఖి2 చిత్రంలో నటించింది.అయితే, ఈ సినిమా పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం పలు తమిళ చిత్రాలు లైన్ లో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఫిబ్రవరిలో విజయ్, రష్మిక నిశ్చితార్థం.. అదంతా అబద్ధమన్న రౌడీస్టార్

అగ్ర నాయకానాయికలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు.అయినా సోషల్‌మీడియాలో వార్తలు ఆగడం లేదు. ఫిబ్రవరి నెలలో విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న నిశ్చితార్థం చేసుకోబోతున్నారంటూ పలు జాతీయ వెబ్‌సైట్లలో వార్తలొచ్చాయి. సోషల్‌మీడియాలో కూడా ఈ న్యూస్ బాగా ప్రచారంలోకి వచ్చింది. తాజాగా వీటిపై విజయ్ దేవరకొండ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలను నమ్మొద్దని కోరింది. దీంతో ఇప్పటికైతే ఈ నిశ్చితార్థ వార్తలకు ఫుల్‌స్టాప్ పడ్డట్లయింది. ప్రస్తుతం విజయ్ పరశురామ్ దర్శకత్వంలో 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.



# రక్తపుటేరుల ఎర్రసముద్రం



అగ్ర హీరో ఎన్టీఆర్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర' నిర్మాణం నుంచే ఇటు ప్రేక్షకులతో పాటు అటు ఇండస్ట్రీ వర్గాల్లో కూడా ఆసక్తినిరేకెత్తిస్తున్నది. కొరటాల శివ దర్శకత్వంలో రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలిభాగం ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్నది. సోమవారం ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేశారు. సముద్రం నేపథ్యంలోని పోరాట ఘట్టాలతో గ్లింప్స్ ఉత్కంఠగా సాగింది. ఎన్టీఆర్ రౌద్రరసపూరిత అభినయంతో ఆకట్టుకున్నారు. విజువల్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో కనిపించాయి.ఎర్ర సముద్రంలో ప్రత్యర్థులను ఊచకోత కోస్తూ రక్తపాతం సృష్టిస్తూ ఫెరోషియస్ లుక్‌లో కనిపించారు ఎన్టీఆర్. 'ఈ సముద్రం చేపల కంటే రక్తాన్నే ఎక్కువగా చూసింది అందుకే దీన్ని ఎర్ర సముద్రం అంటారు' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త.

# సుకుమార్ రైటింగ్స్ కొత్త చిత్రం

అగ్ర దర్శకుడు సుకుమార్ స్వీయ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్‌పై వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పలు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి పాన్ ఇండియా సినిమాలను తెరకెక్కిస్తున్నదీ సంస్థ. తాజాగా ఈ బ్యానర్‌లో దర్శకుడు వి.యశస్వి ఓ సినిమా చేయబోతున్నాడు. ఆయన దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'సిద్ధార్థ్‌రాయ్' త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా మేకింగ్‌లో యశస్వి ప్రతిభకు మెచ్చిన సుకుమార్ తన బ్యానర్‌లో తదుపరి చిత్రాన్ని చేసే అవకాశాన్నిచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.



# వ్యూహం సినిమాపై కమిటీ




**హైదరాబాద్:** రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన వ్యూహం సినిమా విడుదల విషయంలో కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు సూచించింది. ఈ కమిటీలో పిటిషనర్, ప్రతివాదులు కలిసి 12 గంటల లోపు నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. గతంలో ఇలాంటి విషయంలో బాంబే హైకోర్టు కమిటీ వేసిన విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. అలాంటి కమిటీని ఇప్పుడు కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొంది.సదరు కమిటీకి వ్యూహం చిత్రాన్ని చూపించిన అనంతరం రిపోర్ట్ శుక్రవారం లోపు కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వ్యూహం విచారణ అనంతరం 12 గంటలకు వాయిదా వేసింది.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్ని జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written